## డిఎస్పి మున్సిపల్ కమిషనర్ల చేతుల మీదుగా మట్టి గణపతుల వితరణ



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :
మంగళవారం స్థానికవైఎంఆర్ కాలనీకి చెందిన గణపతి సేవా సంఘం సౌజన్యంతో శ్రీ అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన 1000 మట్టి గణపతి విగ్రహాలను ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు డిఎస్పి పూతి భావన, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి చేతుల మీదుగా హిందూ బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సనాత సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు సాక్ష్యంలా పరమ పవిత్రమైన భూగర్భ జనితమైన మట్టితో తయారు చేయించిన గణపతి ప్రతిమలను అందజేసి సమాజ శ్రేయస్సును కాంక్షించి గణపతి సేవా సంఘం చేసే ఈ కార్యక్రమం అభినందనీయం ఆదర్శనీయమని తెలిపారు. విశిష్ట అతిథులుగా హాజరైన డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి, డాక్టర్ వైవి స్వరూప్ కుమార్ రెడ్డి, డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ సమాజం యొక్క క్షేమాన్ని కాంక్షించి నాటి మన పూర్వీకుల సాంప్రదాయాలను ప్రస్తుత ఆధునిక సమాజానికి ఆచరణాత్మకంగా పరిచయం చేస్తూ సమస్త జీవరాశి మనుగడకు ఆధారము జీవనాధారమైన ప్రకృతి వరప్రసాదిని భూమాత గర్భ జ నితమైన మహిమాన్వితమైన మట్టితో రూపొందించిన గణపతి ప్రతిమలను అందజేస్తూ సమాజానికి దిశా నిర్దేశం గావిస్తున్న గణపతి సేవా సంఘం ప్రతినిధులు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి పర్యావరణ మిత్ర రోటేరియన్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ జ్యువెలర్స్ అధినేత పాలగిరి రామకృష్ణారెడ్డి, వ్యాపారి రజినీకాంత్ రెడ్డి అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల కరస్పాండెంట్ కాశీ ప్రసాద్ రెడ్డి యాజమాన్య కమిటీ సభ్యులు ముడియం జగదీష్, ప్రధానోపాధ్యాయురాలు ప్రియం జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, మానవతా జిల్లా ప్రతినిధి రమణారెడ్డి, త్రీ టౌన్ సిఐ వేణుగోపాల్, సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పుర ప్రముఖులు హిందూలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



సిద్ధవటం ఆగస్టు 26 ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానంతో డొక్కా సీతమ్మ నామకరణంతో విద్యార్థులకు ప్రభుత్వ, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆదేశాలతో మంగళవారం సిద్దవటం టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని వెంకటేశ్వరపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం కడుపునిండా తింటున్నారని గత ప్రభుత్వంలో విద్యార్థులకు అందిస్తున్న బియ్యం నాణ్యతలోపం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందిపడే వారిని కూటమి ప్రభుత్వంలో మెరుగైన సన్న బియ్యం అందించడంతో వంట ఏజెన్సీ వారికి కూడా ఇబ్బందులు లేకుండా రుచికరమైన భోజనం అందిస్తున్నారని రాష్ట్ర ప్రజలకు చెప్పిన వాగ్దానాల ప్రకారం ప్రతి ఒక్కటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుచేసి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని విద్యార్థులు కడుపునిండా అన్నం తినడంతో వారి తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటను జిల్లాగా ప్రకటించాలి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)
రాజంపేటను జిల్లా కేంద్రం ఏర్పాటుకు చాలా అనుకూలంగా ఉందని, ఇక్కడ ఎంతో ప్రసిద్ధిగాంచిన, పురాతనమైన దేవాలయాలు ఉన్నాయని, జిల్లా కేంద్ర సమీపంలో రైల్వే, విమానం, ఓడరేవు మూడు మార్గాలు చాలా అనుకూలంగా ఉన్నాయని, పర్యాటకముగా అభివృద్ధి చెందుతుందని అని ఇక్కడ జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తే నియోజకవర్గ ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని, నిరుద్యోగ సమస్య తీరుతుందని, కావున కొత్త జిల్లాల ఏర్పాటులో రాజంపేట నియోజకవర్గము నందలి అనుకూల పరిస్థితులను పరిశీలించి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి దృష్టికి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్ ర్ల దృష్టికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ నందు గల మంత్రులు దృష్టికి తీసుకెళుతున్నట్లు జనరల్ బాడీ మీటింగ్ సమావేశం నందు రాజాంపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పచ్చా హనుమంతు నాయుడు తెలిపారు, ఈ కార్యక్రమంలో బార్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు రవీంద్ర, శరత్ కుమార్ రాజు, జాఫర్ భాషా, నాసరుద్దీన్, సురేంద్ర, వివి రమణ, వెంకటసుబ్బయ్య, ఛాయాదేవి, కే యమ్ యల్ నరసింహులు, సుదర్శన్ రెడ్డి, సుబ్బరాయుడు, అభివృద్ధి చెందుతుందని చౌదరి, గోవర్ధన్ రెడ్డి, థౌఫిక్, అక్షయ్ కుమార్, హరీష్ కుమార్, వెంకట శివ, రమణ, పాల్గొన్నారు

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

కడప క్రైం ఆగస్టు 26 ప్రభాతవార్త :
కడప తాలూకా పీఎస్ పరిధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులతో సి.ఐ రెడ్డెప్ప, ఎస్.ఐ తులసి నాగప్రసాద్ పోలీసుస్టేషన్ నందు సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అశ్లీల నృత్యాలు మండపాల సమీపంలో చేయరాదని, అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రాత్రి 10 గంటలు దాటిన తర్వాత ఎలాంటి డీజేలు మైకులు పెద్దపెద్ద సౌండ్ పెట్టరాదని, కుల, మతాలకు అతీతంగా వినాయకచవితి పండుగను జరుపుకోవాలని, వినాయక నిమజ్జనం జరిగే రోజు క్రేడెవర్లు, ఊరేగింపు లో పాల్గొనేవారు ఎట్టి పరిస్థితిల్లో మద్యం సేవించి ఉండరాదు. చిన్నపిల్లలను నిమజ్జన ప్రాంతానికి తీసుకువెళ్లరాదు. నిమజ్జనం చేసేవారు ముందుగా వారి రూట్ మ్యాప్‌ను పోలీసులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. మీకు ఎలాంటి సమస్య ఎదురైనా తమకు సమాచారం ఇస్తే పరిష్కరించడానికి అన్ని విధాల మీకు సహకరిస్తామన్నారు.



## డీలర్ల సంఘం అధ్యక్షునిగా జంగా రాఘవరెడ్డి



మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :
ప్రభుత్వ చౌకదుకాణ డీలర్ల మండల సంఘం అధ్యక్షునిగా జంగా రాఘవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మంగళవారం కురబలకోట తహాశీల్దార్ కార్యాలయం వద్ద మండల డీలర్లు సమావేశమై ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రెడ్డప్ప, సహాయ కార్యదర్శిగా గణేష్‌కుమారి, కోశాధికారిగా యుగంధర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అయనకు పలువురు అభినందనలు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాలు ముద్దు



బద్వేలు అర్బన్ ఆగస్టు 26 ప్రభాతవార్త :
బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డు నందుగల సిద్దేశ్వరీ కాంప్లెక్స్ వద్ద బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షణకై వినాయక చవితి ఉత్సవాలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బద్వేలు మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహా రెడ్డి, టిడిపి మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ,బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ వారు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాన బాల వెంకటేశ్వర్లు, బద్వేలు గురుమూర్తి, గౌరవ సలహాదారు కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి పాలేటి శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు గనుమంతు రాజేష్, రమణా రెడ్డి, మారెల్ల శ్రీనివాసులు, డాక్టర్ కృష్ణ, తోట రాము సభ్యులు బాలనరసింహులు, సాంబశివ, పత్తి నరసింహులు, కొండపల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక చవితి జరుపుకోండి..



సుండుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :
స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్న నిర్వాహకులు నిబంధనలు సూచన సలహాలు తెలియజేసిన సిఐ వరప్రసాద్ ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు. మండలంలో వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్న వారికి పలు సూచనలు నిబంధనలు వివరించారు. ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ ఎవరైతే విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్నారు వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి, అదేవిధంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకున్న స్థలాలు దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వినాయకుడి నిమజ్జనం రోజున ఎలాంటి డీజేలు గానీ రికార్డింగ్ డాన్స్‌లు అనుమతి లేదు. అలా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## సూచిక బోర్డును ఢీకున్న ద్విచక్ర వాహనం

### యువకుడు మృతి, మరో యువకునికి గాయాలు

సిద్దవటం ఆగస్టు 26 ప్రభాతవార్త :
మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారిలోని కనుమలోపల్లె సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రధాన రహదారిలో నున్న సూచిక బోర్డును డీకుని ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఒక యువకుడు మృతి చెందగా మరో యువకుడు గాయపడినట్లు సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. బద్వేల్ టౌన్ శివా నగర్ కు చెందిన షేక్ నాయబ్ రసూల్ (25), బద్వేల్ టౌన్ మహబూబ్ నగర్ కు చెందిన హర్షవర్ధన్ అనే ఇరువురు యువకులు మంగళవారం సొంత పనుల నిమిత్తం కడపకు వెళ్లారన్నారు. సాయంత్రం కడప నుండి బద్వేల్ కు వెళుతుండగా కనుములోపల్లె సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రధాన రహదారిలో నున్న సూచిక బోర్డును డీకున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిందన్నారు. ఈ ప్రమాదంలో నాయబ్ రసూల్ అనే వ్యక్తి మృతి చెందగా హర్షవర్ధన్ కు బలమైన గాయాలడంతో మెరుగైన వైద్య సేవలు కోసం 108 లో కడప రిమ్స్ తరలించామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుని తండ్రి జిలానీ బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేద్దాం..



సుండుపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి మహేష్ నాయుడు ఇంటిదగ్గర మండలానికి సంబంధించిన పలు గ్రామాల టిడిపి నాయకులు చేరుకుని వారి వారి గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వచ్చిన నాయకులతో చర్చించడంతోపాటు మండలంలోని పలు సమస్యలపై చప్పిడి మహేష్ నాయుడు సానుకూలంగా స్పందించి మీ సమస్యలన్నిటిని ఐ కమాండ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తానని నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మనందరం కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడ్డ నిజమైన కార్యకర్తలు కు న్యాయం చేయాలని పలువురు కోరగా అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని కార్యకర్తలకు భరోసా కల్పించారు.

## అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్

కలికిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త:
మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులను ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వెలుగు ఏపీఎం దేవసేన అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని అధికారులందరూ సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో భారతి, ఎంఈవో కరీముల్లా, వెలుగు ఏపీఎం దేవసేన, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వెలుగు సీసీలు ఆంజనేయులు, శంకర్, ప్రభాకర్, వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షునిపై దాడి

### - ఆరుగురిపై కేసు నమోదు

పెండ్లిమర్రి, ఆగస్టు 26, ప్రభాతవార్త:
పెండ్లిమర్రిలోని ఓ టీ స్టాల్ వద్ద టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డిపై మంగళవారం దాడి జరిగింది. ఈ దాడిలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గంగిరెడ్డి టీ స్టాల్ వద్ద కూర్చొని ఉండడంతో ఓ భూమి వివాదంపై అవతలి వారికి సపోర్టు చేసఉ్తన్నారని సాంబశివారెడ్డి, శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివశంకర్‌రెడ్డి మరి కొందరు ఆయనపై దాడి చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే సాయంత్రం మళ్లీ ఇరు వర్గాలు రాళ్ల రువ్వుకోవడంతో ఇరువర్గాల వారికి సంబంధించిన 18 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.

## పండుగను ప్రశాంతంగా జరుపుకుందాం..



నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిఐ,ఎస్ఐ.

చిట్వేలి, ఆగస్టు 26, ప్రభాతవార్త:
వినాయక చవితి పండుగను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రశాంతంగా జరుపుకోవాలని రూరల్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం వినాయకుని నిమజ్జన ప్రదేశమైన యల్లమరాజు చెరువును స్థానిక ఎస్సై నవీన్ బాబుతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 120 వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. చుట్టూ ప్రాంతాల వారికి ఇబ్బందులు కలిగించకుండా భక్తి శ్రద్ధలతో వినాయకుని పూజించాలన్నారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి వివాదాస్పద ఇబ్బందులు తలెత్తిన కమిటీ సభ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం చేసే తేదీలను కమిటీ సభ్యులు ముందస్తుగా తమకు తెలపాలని తమ నియమించిన పోలీస్ సిబ్బంది ప్రతి గ్రామంలో పర్యవేక్షిస్తారని తెలియపరిచారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమకు సహకరించాలని సిఐ వెంకటేశ్వర్లు , ఎస్సై నవీన్ బాబు పత్రికా ముఖంగా వెల్లడించారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు.

చిట్వేలి, ఆగస్టు 26,ప్రభాతవార్త:



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారి మురళీకృష్ణ.

చిట్వేలి మండల పరిధిలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారి మురళీకృష్ణ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్) మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి శ్రీనివాస పరస్పర సహకార సంఘము ఎరువుల దుకాణం, శ్రీ వెంకట సాయి ఆగ్రో ట్రేడర్స్ షాప్స్‌ని పరిశీలించడం జరిగింది. ఎరువులను, నిల్వ రిజిస్టర్ లను, బిల్ బుక్కులను పరిశీలించారు. గోడౌన్ లను తనిఖీ చేశారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించిన, నాసిరకం ఎరువులు కట్టబెట్టిన చర్యలు తప్పవని దుకాణదారులకు హెచ్చరించారు. ప్రతి వస్తువు అమ్మకాన్ని బిల్ బుక్ లో పొందుపరచాలని, అన్ని రకాల రిజిస్టర్లు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్, విజిలెన్స్ కానిస్టేబుల్ టిప్పు సుల్తాన్ పాల్గొనడం జరిగింది.

## నేత్రదానంపై అవగాహన ర్యాలీ



దువ్వూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నేత్రదాన పక్ష ఉత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కంటి వైద్య నిపుణులు చంద్రమోళి మాట్లాడుతూ వంశ పారంపర్యం ఏవైనా అంటువ్యాధులు, కెమికల్ రియాక్షన్, పౌష్టికాహార లోపం ఉన్నప్పుడు కంటి చూపు తగ్గుతుందన్నారు. దీనికి అప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని సూచించారు. అలాగే నేత్రదానం గురించి అవగాహన కల్పిస్తూ నేత్రధానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. చనిపోయిన తర్వాత ఒకరు నేత్రధానం చేస్తే ఇద్దరికీ కంటిచూపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, వైద్య సిబ్బంది రాజగోపాల్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడులు దారుణం




కడప కార్పొరేషన్ ఆగస్టు 26 ప్రభాతవార్త:
రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక బీసీలకు అన్యాయం జరుగుతుందని, రజకులపై దాడులు జరుగుతున్నాయని ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్, వైసిపి నాయకులు లోగిడి జయన్న, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వైసీపీ నేత కాశయ్య అన్నారు. మంగళవారం కడప వైసీపీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రజక సామాజిక వర్గంపై ప్రభుత్వం కక్ష కట్టిందని తెలిపారు. రాజకీయంగా రజకులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఇటీవల దాడులు జరుగుతున్నాయని, ఆదిశేషు అనే రజకుని పై తుమ్మలూరు ఎంపీటీసీ దాడి చేశారని ఆరోపించారు. వైసీపీ పాలనలో రజకులకు న్యాయం జరిగిందని గుర్తు చేశారు. అదే టిడిపిలో మాత్రం రజకులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రజకులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. అలాగే రజకులతో పాటు బీసీలలోని అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జయన్న, జి.వెంకటేష్, కె.కృష్ణ, ఎం.నాగార్జున, మల్లయ్యలు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ముస్తాబు

రామసముద్రం ఆగస్టు 26ప్రభాతవార్త
మండలంలో వినాయక చవితి సందర్భంగా యువకులు మహాగణపతి మండపాన్ని సర్వంగా సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. వినాయక చవితి పండుగ వచ్చిందంటే యువతకు ఎనలేని సంతోషం. పండుగ నెలరోజులు నుంచి యువకులు గుంపుగా చేరి పండుగ గురించి చర్చలు జరుపుకునేవారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులతో యువకులు వెల్లి మాట్లాడి మన గ్రామంలో వినాయకున్ని పెట్టాలని మీ సహాయ సహకారాలు మాకు అందించాలని కోరుకున్నారు. అందుకు గ్రామ పెద్దలు గ్రామంలో ఎలాంటి గొడవలు లేకున్నా పండుగ జరుపుకోవాలన్నారు. గ్రామ పెద్దలు యువకులతో మాట్లాడుతూ గ్రామానికి మంచి చేసే పనులకు మేము మీకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చెడు అలవాట్లకు వెళ్ళ రాదని ఊరికి పేరు ప్రక్యాతలు తీసుకురావాలని యువకులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి యూత్, మండలము లోని యువకులు పాల్గొన్నారు.

## వందశాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యం

పీలేరు , ఆగస్టు 26 ప్రభాతవార్త:
వందశాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా పని చేయాలని ఎంపీడీవో శివశంకర్ అన్నారు. మంగళవారం స్థానిక సీఎల్ఆర్సీ కార్యాలయంలో వయోజనవిద్యపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య సూపర్వైజర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో ఎంపిక చేసిన టీచర్లు సైనికుల వలే పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పద్మావతమ్మ, ఏపీవో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పారదర్శకంగా పంపిణీ చేయాలి

పీలేరు , ఆగస్టు 26 ప్రభాతవార్త;
ప్రభుత్వ చౌకదుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పారదర్శకంగా పంపిణీ చేయాలని రాయచోటి ఆర్డీవో ఎ. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పీలేరు పట్టణంలో ఓ ప్రభుత్వ చౌకదుకాణంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ నిత్యావసర సరుకులు అందాలని సూచించారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న ఆర్వోబీ నిర్మాణ పనులు పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. తహావీల్దార్ శివకుమార్, అధికారులు పాల్గొన్నారు.

## ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలి



తొండూరు ఆగస్టు 26 ప్రభాతవార్త :
తొండూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వినాయక చవితి పండగ సందర్భంగా పులివెందుల రూరల్ సీఐ వి జు రమణ మరియు తొండూరు SI తొండూరు మండలంలోని అన్ని గ్రామాల కమిటీ సభ్యులను పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి మీటింగ్ ఏర్పాటు చేసి ఈ కింది సూచనలు చేయడం జరిగింది. రాబోయే వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక విగ్రహాలు నిలిపే వారు ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలిఆన్లైన్ ganeshutsav.net లో కూడా అప్లై చేయవచ్చువినాయక విగ్రహాలు రోడ్డు కు అడ్డం లేకుండా ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. మంటపాల వద్ద ఎల్లప్పుడూ ఇద్దరు వ్యక్తులు కచ్చితంగా ఉండాలిమండపాల వద్ద ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ యొక్క పర్మిషన్ తీసుకుని ఉండాలి. మండపం వద్ద అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులు ఉంచరాదు. విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాలలో డీజే లు ఉపయోగించరాదు. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి మైకులు పెట్టరాదు. మండపాల వద్ద, ఊరేగింపు లలో అసభ్యకరమైన పాటలు పెట్టరాదు దైవభక్తితో కూడిన పాటలు మాత్రమే పెట్టవలెను రాజకీయ ప్రకటనలు, పాటలు పెట్టరాదు. మండపాలు వద్ద మద్యం తాగిన వారిని అనుమతించ రాదు. మండపానికి వచ్చేమహిళలతో అసభ్యంగా ప్రవర్తించరాదు. నిమజ్జనంకు వెళ్ళేటప్పుడు ట్రాక్టర్ల పైన చిన్న, మద్యం తాగిన వారిని ఎక్కించరాదు. మద్యంతాగినవారికిడ్రైవింగ్ఇవ్వరాదు. ఊరేగింపు లలో డీజెలకు అనుమతి లేదు .పోలీస్ లు అనుమతించిన మార్గం లోనే ఊరేగింపు జరగాలి. నిమజ్జనం సమయం లో నీటిలోకి దిగేటప్పుడు మద్యం సేవించిన వారిని, చిన్నపిల్లలను నిమజ్జనానికి దూరంగా ఉంచాలి. నిమజ్జనం సూర్యాస్తమయం లోపుగా ముగించాలి.

## రోటరీ క్లబ్ వారిచే దంత వైద్య అవగాహన సదస్సు

రామసముద్రం ఆగస్టు 26 ప్రభాతవార్త
రామసముద్రం మండలం కే సి పల్లి ఉన్నత పాఠశాలలో పుంగనూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం దంత సంరక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుంగనూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు నానబాల గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు శరన్ కుమార్ పిల్లలకు దంత సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా నానబాల గణేష్ మాట్లాడుతూ 1995వ సంవత్సరం నుంచి పుంగనూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రామసముద్రం మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాల్లో పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడమే రోటరీ క్లబ్ లక్ష్యమని తెలిపారు. మండలంలో రాబోవు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా చెప్పారు. పుంగనూరు ప్రముఖ దంత వైద్యులు శరన్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు దంత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని తెలిపారు. పేస్టు, బ్రష్ ద్వారా మాత్రమే దంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలని తద్వారా పళ్ళ సమస్యలు ఉండవని తెలిపారు. దంతాల సమస్యలు ఉన్నప్పుడు వైద్యుల సలహాలు తీసుకోవాలని లేనిపక్షంలో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కేసీపల్లి ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 300 మందికి ఉచితంగా పేస్టు ,బ్రష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదవతి, రోటరీ సభ్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్, విజయకుమారి, ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి, రామసముద్రం మండల ఎస్ టి యూ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, పుంగనూరు రోటరీక్లబ్ సభ్యులు అనిల్ కుమార్, జాన్ అబ్రహం, హరి ప్రసాద్, ఎస్విటి కిషోర్, వేణుగోపాల్ ముని రాజ, కేసి పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు దామోదరం, కేశవకుమార్, షణ్ముఖం తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ బంగారుతో వ్యాపారులకు

# 4 లక్షల కుచ్చుటోపి




నకిలీ బంగారుతో చేసిన బ్రాస్లెట్లు

రాజంపేట, ఆగస్టు26 ప్రభాతవా ర్త
పచ్చగా బంగారు మెరిసిపోతోంది. డిజైన్ చూస్తే అదిరిపోతుంది. రేట్ చూస్తే కొంచెం తక్కువే అనిపిస్తుంది. అంతే ఇద్దరు వ్యాపారులు నకిలీ బంగారుతో చేసిన రెండు బ్రాస్లెట్లు కోసం సుమారు నాలుగు లక్షలు ఇచ్చి మోసపోయారు. ఓ మహిళ 1. 60 లక్షలు, మరొక వ్యక్తి 2.16 లక్షలకు బ్రాస్లెట్లు అమ్మారు. అమ్మిన వ్యక్తులు అటు వెళ్లిన కొద్దిసేపటికి వ్యాపారులు బ్రాస్లెట్లు కొన్న వ్యాపారులు తాము మోసపోయినట్లు తెలుసుకున్నారు. చుట్టుపక్కల ఇద్దరు కోసం గాలించారు. అప్పటికే ఇద్దరు మోసగాళ్లు అదృశమయ్యారు. దీంతో వ్యాపారులు లబోదిపోమన్నారు. పోలీసులను ఆశ్రయించారు.

## వేంపల్లె సమస్యలపై బహిరంగ లేఖ..

వేంపల్లె: ఆగష్టు 26 (ప్రభాత వార్త):
వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని పలు సమస్యలను వివరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కు బహిరంగ లేఖ ద్వారా విన్నవించినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ,ఆరోగ్య ఆంధ్ర కోసం మీరు కృషి చేస్తున్నారు కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. మురికి ఆంధ్ర, అనారోగ్యాంధ్ర అన్నట్లు ఉన్నాయి. చాలా కాలంగా ఈవో లేనందువల్ల పంచాయతీలో ఆస్తి పన్ను ,నీటి పన్ను రాబట్టడం లేదు. వేంపల్లె కు సమర్ధుడైన రెగ్యులర్ ఈవోను నియమించాలని సిబ్బందికి బకాయిలు చెల్లించాలని నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలని తులసి రెడ్డి తెలిపారు.

# కంప్యూటర్, ప్రింటర్, సౌండ్ సిస్టం వితరణ



తొండూరు ఆగస్టు 26 ప్రభాతవార్త :

తొండూరు మండలంలోని అగదూరు గ్రామంలో గలమోడల్ ప్రాథమిక పాఠశాలకు విద్యా సదుపాయాలు మెరుగు పరిచే ఉద్దేశంతో అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి శ్రీ అలవలపాటి బ్రహ్మం రెడ్డి కంప్యూటర్, ప్రింటర్,సౌండ్ సిస్టమ్ మరియు అగదూరు హై స్కూలుకు దాదాపు 20 వేల రూపాయల విలువ చేసే సైన్స్ మెటీరియల్ విరాళంగా అందజేశారు. అమెరికాలో స్థిరపడిన బ్రహ్మం రెడ్డి తన సొంత ఊరు ఋణం తీర్చుకోవలనే సంకల్పంతో తన వంతు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని ఆయనకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలయజేస్తూ, ఈ విరాళం విద్యార్థుల అభ్యాసం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన పెంచడంలో ఎంతో మేలు చేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి మరియు మాథ్స్ టీచర్ రాజా మరియు, ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఇతర ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట మండలం తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూలులో మంగళవారం చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు తెలంగాణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ లీఫ్ మేనేజర్ హేమచంద్ర భావనలు పాల్గొని క్రీడల యొక్క గొప్పతనాన్ని ధ్యాన్చంద్ సాధించిన విజయాల గురించి విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు చిన్నప్పటినుంచి క్రీడల్లో రాణించాలని అప్పుడే మానసికంగా విద్యార్థులు బలంగా ఉంటారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ రాజు, సీఈవో శంకర్ రాజు, ప్రిన్సిపల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అంతముందుగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

# సివిల్ ఇంజనీరింగ్ అవగాహన కార్యక్రమం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం మంగళవారర పర్యావరణ హిత గణేశుడు – స్థిరమైన ఆశీర్వాదం" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పర్యావరణహిత గణేశ్ విగ్రహాల తయారీ, వినియోగం మరియు ప్రతిష్ఠలో స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించబడింది. కార్యక్రమంలో గౌరవనీయ అతిథులు ప్రసంగిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ఎర్రమట్టి గణేశ్ విగ్రహాల వినియోగం ద్వారా నీటి కాలుష్యం తగ్గించడం, సింబాలిక్ హోమ్ విశర్జన్ విధానం ద్వారా సమాజంలో అవగాహన పెంచడం, తద్వారా భవిష్యత్ తరాలకు పర్యావరణ రక్షణపై స్పష్టమైన సందేశాన్ని అందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ సుస్థిరతపై తమ అభిప్రాయాలను పంచుకోవడం ద్వారా కార్యక్రమానికి విశేష ప్రాధాన్యతను తీసుకువచ్చారు. వారి చురుకైన భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా నిలిపింది.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

సుండిపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :



మానవతా సంస్థ సుండుపల్లి వారి ఆధ్వర్యంలో రాయచోటి ప్రతిభా సంస్థల అధినేత శివ గంగిరెడ్డి సహకారంతో సుండుపల్లె ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సీనియర్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, నరసింహ, గణపతి, ప్రకాష్ నాయక్, భీమ్లా నాయక్, ఫార్మసిస్ట్ నటేష్ కుమార్, సుబ్రహ్మణ్య పాల్గొన్నారు

# పది టన్నుల పశుగ్రాస మొక్కజొన్న విత్తనాలు

తంబళ్లపల్లె ఆగస్టు 26 ప్రభాతవార్త :



మండలంలోని పాడి రైతులకు పది టన్నుల సబ్సిడీ మొక్కజొన్న పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కన్నెమడుగు, గుండ్లపల్లి, కోసువారిపల్లి, కోటకొండ, గోపిదిన్నె, కొటాల గ్రామీణ పశువైద్యశాలల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 50 సబ్సిడీతో ఐదు కిలోల మొక్కజొన్న సంచి రూ 85 లకు రైతులు ఆధార్ కార్డు, పాస్ బుక్ నకలుతో పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ చెక్కుల పంపిణీ

బద్వేలు, ఆగస్టు 26, ప్రభాతవార్త



పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవని లాంటిదని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో బాధితులకు సహాయనిది చెక్కులను అందించారు. ఇందులో భాగంగా వడ్లపూడి దిలీప్ కి 1,84,716 రూపాయల, అట్లూరు మండలం కొండూరు బిసి కాలనీకి చెందిన టంగుటూరు వెంకటసుబ్బయ్యకు 55,302 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం రితీష్ రెడ్డి మాట్లాడుతూ.. వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అనేక మంది పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా పనిచేస్తుందన్నారు. చెక్కుల అందుకున్న వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ఆసుపత్రి ఖర్చులతో ఇబ్బంది పడుతున్నామని తెలిపిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు లేఖలు రాసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందేలా చూసిన రితేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రెస్‌క్లబ్ కన్వీనర్‌గా షామీర్‌బాషా

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



మదనపల్లె ప్రెస్‌క్లబ్ కన్వీనర్‌గా టి.షామీర్‌బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. బెంగుళూరురోడ్డులోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయనను కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు. గతంలో ఉన్న కమిటీని రద్దు చేస్తూ తీర్మాణం చేశారు. ఏపిడబ్ల్యుయుజె మాజీ ఉప ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బండపల్లి అక్కులప్ప ఆధ్వర్యంలో మదనపల్లె సాక్షి ఇన్‌చార్జ్‌గా ఉన్న షామీర్‌బాషాను కన్వీనర్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ షామీర్‌బాషా మాట్లాడుతూ మదనపల్లె పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి : ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిక్షించాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి దాతలు ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండగను జరుపుకోవాలని సూచించారు. హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో కూడా అబుబక్కర్ సిద్ధిక్ వినాయక మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జీవి.నాయుడు, కౌన్సిలర్లు గాంధీ, జేసిబి వేణు, పూలకుంట్ల హరిబాబు, అడపా సురేంద్ర, కోణ భాస్కర్, నీలకంఠ, బిల్డర్ వెంకటక్రిష్ణ, డ్యాన్స్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :



పోరాటాలతోనే రవాణా కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు కార్పోరేటులకు అప్పగిస్తొందని రోడ్డు భద్రతా పేరిట అన్యాయంగా జరిమానాలు విధిస్తున్నారని, డ్రైవర్లను, ఓబర్, ఓలా, ర్యాపిడ్ వంటి యాప్‌లతో కంపెనీలు దోచుకొంటున్నాయన్నారు. బస్సులు, లారీలు నడిపే డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డీజల్ ధరలు నిరంతరంగా పెరగడంతో జీవనాధారం కష్టతరం అవుతోందన్నారు. రోడ్డు భద్రత పేరిట అన్యాయంగా జరిమానాలు విధిస్తున్నారన్నారు. జీఎస్‌టి, విద్యుత్ చార్జీలతో ఆర్థిక భారాలు మోస్తున్న కార్మికులకు నూతన వాహన చట్టం మరింత ప్రమాదకరంగా పరిణయమిస్తొందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తొందన్నారు. ఫ్రీబస్సు పథకంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జిల్లాలో స్థానికంగా ఉన్న ఆర్టీఓ కార్యాలయంలోనే యదావిధిగా ఎఫ్‌సి సేవలు కొనసాగించాలన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# పేదలకు సిఎం సహాయనిధి ఓ వరం : ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీలో సిఎం సహాయనిధి కింద రూ.2.90లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద అనారోగ్యాలకు గురైన వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది రుపాయలు అనారోగ్యానికి గురైన వారికి సిఎం సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ కింద కూడా మెరుగైన వైద్య చికిత్సలు చేయడం జరుగుతొంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డిస్వామి, చల్లా నరసింహులు, చలపతి, చిటికి వెంకటరమణారెడ్డి, కె.శ్రీనివాసులు, నవీన్‌చౌదరి, బాలుస్వామి, జేసిబి వేణు, చల్లా శ్రీనివాసులు, బిజెపి నాయకులు ఓసూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగలు అరెస్ట్

కడప క్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

కడప జిల్లా ఎస్పీ ఇ.జి.అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, కడప నగరంలో వరుస దొంగతనాలు చేస్తున్న నిందితులను పట్టుకోవడానికి చిన్నచౌక్ పిఎస్ ఇన్స్పెక్టర్ జి.ఓబులేసు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎన్.రాజరాజేశ్వరరెడ్డి, పి.రవికుమార్, చిన్నచౌక్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మంగళవారం కడప చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిపత్రి తిరుపతి బైపాస్ రోడ్డులోని నానాపల్లి క్రాస్ రోడ్డులో నిందితులు సయ్యద్ ఇర్ఫాన్, షేక్ ఇబ్రహీమ్ ఖలీలుల్లాలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 43 గ్రాముల బంగారం, 340 గ్రాముల వెండి, రూ.30,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. గతంలో సిద్దవటం పోలీస్ స్టేషన్ పరిధిలో వీరు ఒక దొంగతనము కేసులో ముద్దాయిలుగా ఉన్నారు. బాచరావు వీధిలో నివసిస్తున్న సయ్యద్ ఇర్ఫాన్, కడప రవీంద్రనగర్‌లో నివసిస్తున్న షేక్ ఇబ్రహీమ్ ఖలీలుల్లాలు ఇరువురు చెడు అలవాట్లకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నారని, ముద్దాయిలు 4 దొంగతనము కేసులలో నేరము అంగీకరించారు. ఎన్‌జివో కాలనీలోని ఒక ఇంటిలో ఇద్దరూ కలిసి దొంగతనానికి పాల్పడ్డారు (చిన్నచౌక్ పీఎస్ పరిధి). సయ్యద్ ఇర్ఫాన్ రవీంద్రనగర్, మురాదియానగర్ ప్రాంతాల్లోని రెండు ఇళ్ళలో బంగారు, వెండి వస్తువులను దొంగలించాడు (తాలూకా పీఎస్ పరిధి). ఈ కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకు పీఎస్ ఆదేశాల మేరకు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వెంకటేశ్వర్లు చిన్నచౌక్ పీఎస్ ఇన్స్పెక్టర్ ఓబులేసు, రాజరాజేశ్వరరెడ్డి, రీ. రవికుమార్, హెడ్ కానిస్టేబుళ్లు వేణుగోపాల్, శివకుమార్, కానిస్టేబుళ్లు ఖాధర్ హుస్సేన్, ప్రదీప్ కుమార్, ఓబులేసు, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి, రంతు బాషలను అభినందించి, రివార్డుల కోసం సిఫార్సు చేశారు.



## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఇల్లు వదిలి బయటికి వెళ్ళే ముందు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వడం, ఎల్‌హెచ్‌ఎస్ కెమెరాలు అమర్చుకోవడం వల్ల పోలీసులు నిఘా ఉంచాలని డిఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచడం మంచిదన్నారు. ఇంటి గేట్లకు బయట వైపు తాళాలు వేయకుండా, లోపల తాళాలు వేసు కొని వెళ్ళడం మంచిదని, ఇళ్లలో, షాపులలో, ఆఫీ సుల్లో, వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు నివారించడమే కాకుండా, జరిగితే నిందితులను గుర్తించడానికి సహాయపడుతుంది.

# ముందస్తు వినాయక చవితి వేడుకలు



వేంపల్లె; ఆగష్టు 26 (ప్రభాత వార్త):

స్థానిక శ్రీ చైతన్య ఉ న్నత పాఠశాలలో ముం దస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించినట్లు కరస్పాండెంట్ బి. చక్రపా ణిరెడ్డి తెలిపారు. మంగళవారం వినాయకుడి వేషధారణతో విద్యార్థులు స్వ యంగా రూపొందించిన మట్టి వినాయక విగ్రహాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థుల కూచిపూడి, శాస్త్రీయ నృత్యాలు, వినాయకుడి పాటలు ప్రత్యేక ఆ కర్షణగా నిలిచాయి. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలన్నారు. కృత్రిమ ప్లాస్టర్ ఆఫ్ పా రిస్ విగ్రహాలు వాడకూడదన్నారు. ప్రకృతిని కాపాడితే భవిష్యత్ తరాలు సు ఖంగా జీవించవచ్చున్నారు. మట్టి విగ్రహాలు రూపొందించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చైతన్య రెడ్డి, చేతన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతిభా అవార్డుకు ఎంపికైన ట్రిపుల్ ఐటీ అధ్యాపకుడు



వేంపల్లె:ఆగష్టు 26:(ప్రభాత వార్త)

ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ అధ్యాపకుడు డాక్టర్ సర్వేప ల్లి రాధాకృష్ణన్ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. గుం టూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్,

# రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత



వేంపల్లె: ఆగస్టు 26 (ప్రభాత వార్త):

వేంపల్లెలోని స్థానిక శ్లోక స్కూల్‌లో జిల్లా యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో ఆర్‌జీయూకేటీ ఆర్కే వ్యాలీ, ఇడుపులపాయ విద్యార్థులు అత్యధిక ప్రతిభ సాధించారని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. యోగాసన పోటీల్లో ఆర్కే వ్యాలీ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి మొత్తం 20 పతకాలు కైవసం చేసుకున్నారు. వీటిలో 6 బంగారు, 5 వెండి, 5 రాగి పతకాలుతో పాటు 4 మెరిట్ స్థానాలు సాధించారని తెలిపారు. 16 నుంచి 22 ఏళ్ల లోపు వయస్సు విభాగాల్లో బాలబాలికల విభాగాల వారీగా నిర్వహించిన ఈ ఎంపిక పోటీలలో ఆర్కే వ్యాలీ విద్యార్థుల ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ పోటీల్లో రాణించిన విద్యార్థులు సెప్టెంబర్ 6, 7 తేదీలలో తూర్పు గోదావరి జిల్లా ద్వారక తిరుమలలో జరగబోయే 50 వ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్, కార్యదర్శి తేజ మాట్లాడుతూ ఆర్కే వ్యాలీ విద్యార్థుల ప్రదర్శన జిల్లాకు గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన కోచ్‌లు, యోగా శిక్షకులు, నిర్వాహకులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

మదనపల్లె క్రైమ్, ఆగష్టు 26 ప్రభాతవార్త



ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జైలర్ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం స్థానిక జైలులో ఆర్‌ఆర్‌ఎస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు.. రిమాండ్ ఖైదీలకు హెచ్ఐవి, ఎయిడ్స్, టీబీ గురించి అవగాహన కల్పించారు. అనంతరం అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం జైలర్ లక్ష్మణరావుతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైలర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి గురించి అవగాహన కలిగించుకొని, కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఎఎన్ఎం శ్వేత, జనార్దన్ ఏ విధంగా ఎయిడ్స్ సంక్రమిస్తుంది, వాటి లక్షణాలు, నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లెప్రా సొసైటీ కోఆర్డినేటర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం



మైదుకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా"మట్టి వినాయకుని పూజిద్దాం" అనే అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బాలగంగాధర్ తిలక్ మరియు అనేకమంది జాతీయ నాయకులు గణేశోత్సవ ఉద్యమాన్ని ప్రజల్లో చైతన్యం నింపడానికి వినియోగించారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుని పూజించాలని అంతేకాకుండా వినాయక చవితి వైశిష్టతను, సాంప్రదాయ పద్ధతులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వివరించారు. వినాయక చవితి పూజలో వినియోగించే 21 రకాల పత్రాల ఔషధ విలువలు మరియు వాటి ప్రత్యేకతలను విశదీకరించారు. మట్టి విగ్రహాలు మాజీ మాధవరాయ దేవస్థానం చైర్మన్ ఆకుల కృష్ణయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాదం.రమణ పాల్గొన్నారు.

# కొలువుదీరనున్న గణనాధులు



గాలివీడు, ఆగస్టు 26(ప్రభాతవార్త):

గణేష్ నవరాత్రులకు గ్రామాలు ముస్తాబయ్యాయి. బుధవారం వినాయకచవితిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గణనాధులు కొలువుదీరనున్నారు. ఇప్పటికే గణేష్ మండలి కమిటీల ఆధ్వర్యంలో మండపాలను సిద్ధం చేశారు. మండపాలను అలంకరించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతుల్లో చేపట్టిన నిర్మాణాలతో మండపాలు ఆకట్టుకుంటున్నాయి. మంగళవారం ఉదయం నుంచే భారీ విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో మండపాలకు తరలించారు. నేడు ఉదయం చవితి పూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని మార్కెట్లో సందడి వాతావరణం నెలకొంది. పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం పెరిగిన నేపథ్యంలో చాలా మంది మట్టి గణపతులను ప్రతిష్టించేందుకు ఉత్సాహం చూపించడం విశేషం.

# పోరుమామిళ్ల రోడ్లు బాగుపడేది ఎప్పుడో

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల రోడ్డు విస్తరాల గురించి ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆఫీసు నందు చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణి రావు ఆఫీస్ సెక్రటరీ సాగర్ రోడ్డు విస్తరోపణల గురించి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణ కొరకు 90 అడుగులు మెజర్మెంట్ ఇచ్చినట్టు దాన్ని ప్రజల విన్నపం మేరకు 80 అడుగులకు తగ్గించినట్టు కానీ ఈ కూటమి ప్రభుత్వం లో నిర్మించే రోడ్ల గురించి సరైన పద్ధతి లేకుండా ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా కొలతలు తీస్తూ ప్రజలను గందరగోళానికి మనోవేదానికి గురి చేస్తున్నారన్నారు. పప్రభుత్వం నిర్ణయించిన కొలతలు గురించి ప్రశ్నించగా ఎలాంటి సరైన సమాధానము చెప్పలేదన్నారు. ఈ విషయంలో మండల తహసిల్దారు విలేకరులకు ఇచ్చిన వివరణ ప్రకారం గా ప్రభుత్వ స్థలము ఎంత ఉంటే అంతవరకే కాలవ తీస్తున్నారని మిగతా ప్రైవేటుగా ఆస్తులు జోలికి మేము వెళ్ళదలచుకోలేదని. ఒకవేళ ప్రైవేట్ ఆస్తులు కొలతలు వేస్తే వారికి నష్టపరిహారం ఇచ్చేందుకు ల్యాండ్ యాక్టివేషన్ డిపార్ట్మెంట్ వారు ఇందులో కలగజేసుకోలేదని, అందువలన ప్రజల ఇబ్బందులు అర్థం చేసుకొని కలెక్టర్ గయ ఆర్ అండ్ బి ఎస్ సి వెంటనే తగిన పరిష్కారం చూపాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ డిమాండు చేస్తున్నామన్నారు. తాత్కాలికంగా పనులు ఆపివేసి సరైన కొలతలు తీసి వ్యాపారస్తులకు ప్రజలకు బాటసారిలకు ఫుట్పాత్ నిర్మించి కాలువను కూడా సరైన పద్ధతిలో నిర్మించగలరని కోరుతున్నామన్నారు.

# కుస్తీ హస్తినలో దోస్తీ

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:



రాష్ట్రంలో రాజకీయ వ్యవహారాలు రాష్ట్ర ప్రజలను ఏమర పాటుకు గురిచేసి, మభ్యపెట్టే విధంగా కూటమి, వైసిపి పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో కుస్తీ పట్టి హస్తినలో దోస్తీ చేయడం చూస్తుంటే ప్రజలు నవ్వుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఎద్దేవ చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన భారతీయ జనతా పార్టీకి గత పది సంవత్సరాలుగా వత్తాసు పలుకుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నే లేకుండా చేసి, రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన మూడు పార్టీలు భారతీయ జనతా పార్టీ ఆడిస్తుంటే వాళ్ల చేతిలో కీలుబొమ్మ లాగ ఆడడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. బిజెపి చేసిన మోసాన్ని ప్రశ్నించకుండా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు తెలపడం హాస్యాస్పదంగా ఉందని అటు కేంద్రంలో కానీ ఇటు రాష్ట్రంలో కానీ ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలుపుతూ మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ అవకాశాన్నైనా సద్వినియోగం చేసుకొని ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్.

తంబళ్లపల్లె ఆగస్టు 26 ప్రభాతవార్త :

తంబళ్లపల్లెలో సోమవారం ఆర్టిసి బస్ డ్రైవర్ రామచంద్రారెడ్డి పై పరసతోపు పంచాయతీ పెండే రివారిపల్లెకు చెందిన పెండేరి చంద్రశేఖర్ దాడి చేశాడు. ఈ సంఘటనపై డ్రైవర్ రామచంద్రారెడ్డి తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి చంద్రశేఖర్ను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. మంగళవారం ముద్దాయి చంద్రశేఖర్ ను తంబళ్లపల్లె కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి చంద్రశేఖర్కు 14 రోజులు రిమాండ్ కు తరలించాలని ఆదేశించారు. తంబళ్లపల్లె పోలీసులు ముద్దాయిని మదనపల్లి సబ్ జైలుకు తరలించారు.

# డీసీసీ బ్యాంక్ ఖాతాదారులతో సమావేశం

నిమ్మనపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



నిమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు మంగళవారం CDCC బ్యాంక్ మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి మరియు సూపర్వైజర్ శ్రీనివాసులు ముఖ్యకార్యనిర్వహన అధికారి పప్పు హరినధ రెడ్డి అధ్యక్షతన ఖాతాదారుల సమావేశం జరిగినది బ్యాంకు యొక్క కార్యకలాపాలను వివరించారు డ్రోన్స్ వాటికి సంబంధించిన సబ్సిడీ ఎస్టీ అదర్స్ కింద ఐదు లక్షల వరకు రుణాలు మంజూరు చేయుట ట్రేడర్స్ లోన్స్ పైన 50 వేల నుండి మూడు లక్షల వరకు 12 శాతం వడ్డీతో ఇస్తామని తెలిపారు ప్రతిరోజు డిసిసి బ్యాంకు ద్వారా మరియు నిమ్మనపల్లి సొసైటీ ద్వారా బంగారు ఆభరణాలపై అప్పును రెండు నిమిషాలలో మంజూరు చేస్తామని తెలియజేశారు. డీసీసీ బ్యాంకు నందు 10 సంవత్సరాలకు ముందు మరియు వినియోగంలో లేని ఖాతాదారులు అందరికీ ఇప్పుడు రీకెవైసీ చేయడం జరుగుతున్నది కావున అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరు బ్యాంకుకు వారి యొక్క ఆధార్ కార్డు మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోను మరియు పాన్ కార్డును ఇచ్చి రీకెవైసీ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి సొసైటీ స్టాఫ్ ఎల్ వేణుగోపాల్ రెడ్డి మరియు ధనంజయ మరియు పిఎం బిజెకె సేల్స్ మెన్ శివకృష్ణ మరియు ఫెర్టిలైజర్ సేల్స్ మెన్ ఈశ్వర, కలికిరి సీఈఓ కొండప్ప మరియు నిమ్మనపల్లి మండల ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

# మండల తహసిల్దార్,సిఐనీ కలిసిన నాయకులు



పీలేరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :

మాదిగ దళిత సమస్యలపై పీలేరు మండల తహసిల్దార్ శివకుమార్ ,సీఐ యుగంధర్ ను కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు దళితులయొక్క భూ సమస్యలు మరియు అంబేద్కర్ భవన్‌కు భూమి కేటాయించాలని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తహసిల్దార్, సానుకూలంగా స్పందించి దళితులు సమస్యల పైన వస్తే న్యాయం చేస్తామని అంబేద్కర్ భవనం కు భూమి పరిశీలించి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. మాదిగ దళితుల సమస్యలపై లా అండ్ ఆర్డర్ విషయంలో పీలేరు మండలం సిఐ కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ పీలేరు మండలం నాయకులు కలిసి కొన్ని సమస్యల పైన మాట్లాడడం జరిగింది ఎక్కడ గాని లా అండ్ ఆర్డర్ విషయంలో దళితులకు ఎలాంటి అన్యాయం జరగదని పీలేరు మండలం సిఐ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దు ల చెన్నకేశవులు, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎరుకుల యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ చంద్రయ్య, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు గురునాథం,పీలేరు మండల అధ్యక్షులు పురుషోత్తం, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కృష్ణయ్య, గుర్రప్ప,హరినాథ్, భాను, మల్లికార్జున, ఆంజనేయులు, రమణయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎరువుల దుకాణాలు తనిఖీ



పీలేరు ఆగస్టు 26 ప్రభాతవార్త:

పట్టణంలోని ఎరువుల దుకాణాలను కడప విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ శ్రీ వాసవి కంపెనీ శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్ మన గ్రోమోర్ అన్నపూర్ణ సీడ్స్ తదితర దుకాణాలను తనిఖీ చేశారు. బ్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బాబు మోసెస్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు యూరియా కొరత ఉండడంతో ఎరువుల దుకాణం డీలర్లు వీరిగాను అక్రమంగా నిల్వ ఉంచి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా రైతులకు అమ్ముతున్నారని అలా అమ్మిన డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు వద్ద ఉన్న ఎరువులు మరియు వాటికి సంబంధించిన ఇన్వాయిసులను పరిశీలించారు. గోదాములలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు.ఈ ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రమాదేవి మాట్లాడుతూ రైతులు 25 యూరియా మరియు సేంద్రీయ పద్ధతిలో పంటలను పండిస్తే యూరియా కొరత ఉండదని తెలియజేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ కానిస్టేబుల్ యుగంధర్, మండల వ్యవసాయ అధికారులు రమాదేవి , ఏఈఓ నజీర్ పాల్గొన్నారు.

# శాశ్వత స్థానాలు కేటాయించాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 26 ప్రభాత వార్త:

ఉపాధ్యాయుల సాధారణ బదిలీలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులుగా నియమించబడిన ఆంగ్ల మరియు గణిత ఉపాధ్యాయులకు శాశ్వత స్థానాలు కేటాయించాలని డీఈవో శంషుద్దీన్ కీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సాధారణ బదిలీల ప్రక్రియలో అన్ని కేటగిరీల వారికి, వారికి సంబంధించిన అన్ని ఖాళీలను చూపి బదిలీలు చేశారని, అయితే కాంప్లెక్స్ ఉపాధ్యాయుల విషయంలో మాత్రం ఎంతమంది ఉంటే అన్ని ఖాళీలు మాత్రమే చూపి బదిలీలు చేయడం వలన వారికి సరైన న్యాయం జరగలేదని తెలిపారు. అలాగే బదిలీలు పొంది రిలీవర్ లేని కారణంగా పాత స్థానాల్లోనే పనిచేస్తున్న వారి స్థానాలను మాత్రమే డీఎస్సీలో ఖాళీలుగా చూపించి, తద్వారా డిఎస్సీ ఉపాధ్యాయులు ఆయా ప్రాంతాలకు వెళ్ళుటకు చర్యలు తీసుకోగలరని వారు కోరారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి




( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మంగళవారం మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వము అధికారంలోకి వస్తే రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తానని చెప్పడం జరిగింది ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమిలో భాగమైన బిజెపి విజ్ఞప్తి చేస్తున్నది. గత ప్రభుత్వంలో జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేసిన కారణంగా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన మరియు పేర్ల మార్పు మండలాల మార్పు పైన మంత్రివర్గంతో కమిటీ వేయడం జరిగింది. ఇది ఒక మంచి శుభపరిణామం. భారతీయ జనతా పార్టీ తరపున మంత్రుల బృందానికి, కూటమి ప్రభుత్వానికి విన్నవించుకోవడమేమనగా రాజంపేట ప్రాంతం అన్ని రకాలుగా జిల్లా కేంద్రానికి అనువైన ప్రాంతం ఇక్కడ బ్రిటిష్ కాలం నుండి రైలు కనెక్టివిటీ ఉంది. రోడ్డు కనెక్టివిటీ నేషనల్ హైవే ఉంది. రాజంపేటకు త్రాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేదు. రాజంపేట నుండి 50 కిలోమీటర్ల దూరంలో కడప ఎయిర్పోర్ట్, 80 కిలోమీటర్ల దూరంలో రేణిగుంట ఎయిర్పోర్టులు ఉన్నాయి. అలాగే పారిశ్రామిక అభివృద్ధి చెందడానికి అవసరమైన భూములు ఇక్కడ ఉన్నాయి. మంచి వాతావరణముంది. కావున గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆది నారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం .రమణయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్, పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి, బిజెపి నాయకులు పెంచలయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ తదితరులు పాల్గొన్నారు.

## జెకెడి కుంగ్ పూ మార్షల్ ఆర్ట్స్ జాతీయ ఛాంపియన్షిప్‌లో ప్రొద్దుటూరు విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు ఆగస్టు 26 ప్రభాతవార్త

ఈ నెల 24వ తేదీ ఆదివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని కోట్ల విజయభాస్కరరెడ్డి క్రీడా ప్రాంగణంలో జరిగిన జెకెడి కుంగ్ పూ మార్షల్ ఆర్ట్స్ జాతీయ ఛాంపియన్షిప్ లో ప్రొద్దుటూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ప్రొద్దుటూరు నుండి పాల్గొన్న హచ్.బి. మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అకాడమీ విద్యార్థులు 26మంది ప్రథమ స్థానంలో నిలిచి మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన వారిలో అబ్దుల్ జావీద్, సంతోష్ రెడ్డి, జాయిద్, శ్రీ తన్మయి సాయి, జునైద్, జహీర్, థాసీన్, మహ్మద్ షరీఫ్, మహమ్మద్, సుభాన్, గైబూషా, తౌఫిక్, సుదీప్, సుదీక్ష బాబన, అలీషా బాబన, లైబా, ఇలాహిన్, రేష్మా లు ఉన్నట్లు అకాడమీ ఇన్చార్జి మాస్టర్ సోహైల్ తెలిపారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ సొహైలు మాస్టర్ ఆధ్వర్యంలో కుంగ్ ఫూ లో అత్యుత్తమ శిక్షణ పొంది మెడల్స్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా సుహేల్ మాస్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.














## మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ తనిఖీ

సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



కడప ఆగస్టు 26 ప్రభాతవార్త :

కడప నగరంలోని 39వ డివిజన్‌లో ఉన్న సాలెనాగన్న మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌ను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పరిశీలించారు. హెడ్‌మాస్టర్ అందించిన ఫిర్యాదు మేరకు స్కూల్‌లో తాగునీటి కోసం ఆర్‌వో సౌకర్యం, వర్షం పడినప్పుడు నీరు నిలవడం, బాత్రూమ్ సమస్యలు తలెత్తడం వంటి అంశాలను ప్రాంగణంలో స్వయంగా పరిశీలించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధవి కమిషనర్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులతో చర్చించి, సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రత, మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, స్థానిక ప్రజలు కూడా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి తాను కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే మాధవి భరోసా ఇచ్చారు.

## గం గణపతీ పర్యావరణ అధిపతి




కడప ఆగస్టు 26 ప్రభాతవార్త :

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయకులనే వాడాలని కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ విభాగం మరియు సివిల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ హితం కోరుతూ ప్రతీ ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సకల శుభాలు చేకూరాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఐ క్యూ ఏ సీ డీన్ డాక్టర్ విజయ కిషోర్, సివిల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డీ డాక్టర్ జీ. చెన్న కేశవ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్ పీ.సురేష్ ప్రవీణ్, డిపార్ట్మెంట్ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ విశ్వనాథ, అధ్యాపకులు విద్యార్థులు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య పాత్ర పోషించిన విద్యార్థులు అభినందించడం జరిగింది.

## శ్రీ నిత్యపూజేశ్వర స్వామి ఆలయానికి డోర్ నెంబరు కేటాయించండి



సిద్ధవటం ఆగస్టు 26 ప్రభాతవార్త :

నిత్యపూజకోనకు శాశ్వత విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కోసం సిద్ధవటం మండలం, వంతాటి పల్లె గ్రామ పంచాయతీ సెక్రెటరీ తో మాట్లాడం జరిగింది. నిత్యపూజకోనకు శాశ్వత డోర్ నెంబర్ ఏర్పాటు చేయండి అని అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రారంభించాలని కోరడం జరిగింది. సంబంధిత విధివిధానాలు త్వరలోనే పూర్తి చేసి నిత్యపూజేశ్వర స్వామి ఆలయానికి శాశ్వత డోర్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. శాశ్వత డోర్ ననెంబర్ వస్తే దాని ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కోసం అవసరమైన రెండో దశ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తాళ్లపత్ర గ్రంథలిపి నిపుణులు నాగదాసరి ముని కుమార్ తెలిపారు.

## నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం

పులివెందుల , ఆగస్ట్ 26, ప్రభాత వార్త:

ఇస్లాంపురం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు విశ్వమాత, నోబెల్ బహుమతి గ్రహీత, దయామూర్తి ఖిమదర్ థెరిసాఖి 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరీసా ను చూస్తే ఎలాంటి రోగాలైనా ఇట్టే పారిపోతాయనీ ఆమె పేరు వినగానే ప్రపంచం కళ్ళల్లో కాంతి రేఖలు ప్రసరిస్తాయనీ ఆమే విశ్వమానవాళికి అమ్మ అని అనాధలకు ఆమె ఒక ఆలంబన అని అతి సామాన్య జీవితం నుంచి అసాధారణ వ్యక్తిత్వం అని ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని పేదలు నాకు దేవుడిచ్చిన వరాలు అని అంటూ జాతిని మేల్కొల్పిన మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా అని అన్నారు. తను ఆగ్నెస్ గోక్షా బొజాక్షు,గా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని, భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తా లో 1950 లో స్థాపించారని 45 సంవత్సరాల పాటు మిషనరీస్ అఫ్ ఛారిటీని భారత దేశంలో మరియు ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసారన్నారు. తను 1910 ఆగస్టు 26 మాసిడోనియా లో జన్మించారని,ఈమె తన మానవ సేవకు గాను 1979 లో ఖినోబెల్ శాంతి పురస్కారాన్నిఖిమరియు 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను పొందారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని విద్యార్థుల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మదర్ థెరీసా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## సీఐల బదిలీలు

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు రూరల్ సీఐగా పని చేస్తున్న బాల మద్దిలేటి సి.కె.దిన్నె పీఎస్‌కు బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు వన్‌టన్ సీఐ రామకృష్ణారెడ్డి కడప రిమ్స్‌కు బదిలీ అయ్యారు. అలాగే ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐగా తిమ్మారెడ్డి, రూరల్ సీఐగా ఎం.నాగభూషణంలు నియమితులయ్యారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

నిమజ్జన సమయంలో డ్రోన్లతో నిఘా : డీఎస్పీ మహేంద్ర



మదనపల్లెక్రైమ్, ఆగష్టు 26 ప్రభాతవార్త.

వినాయకచవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే సమయంలో పోలీసులు సూచించండి నిబంధనలు తప్పక పాటించాలని మదనపల్లి డిఎస్పి మహేంద్ర తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీకృష్ణ కళ్యాణ మండపం లో వినాయక నిర్వహణ కమిటీ సభ్యులు, మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు నిమర్జనం కు వెళ్లే రూట్ మ్యాపు పోలీసులకు ఇవ్వాలన్నారు. పోలీస్ శాఖకు అందించిన రూట్ మ్యాప్ మేరకే ఊరేగింపు నిర్వహించాలన్నారు. విగ్రహం ఏర్పాటు, నిమర్జనం సమయాల్లో శాంతి పద్ధతులకు ఎలాంటి వివాహం కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులు దేని అన్నారు. రాత్రి పద్ధతుల పరిరక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎవరైనా విగ్రహ ఏర్పాటుకు పోలీస్ శాఖ తయారుచేసిన దరఖాస్తు ఫారంను ఇవ్వకుంటే వెంటనే ఇవ్వాలని కోరారు. మదనపల్లెలో అన్ని మతాలవారు సహకరించి వినాయక చవితి పర్వదినం ప్రాంతీయతంగా జరిగేలా చూడాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే మండపాన్ని ప్రజలకు, ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చూడాలన్నారు . మండపాల్లో అశ్లీలనృత్యాలు చేయించరాదన్నారు. లౌడ్స్ స్పీకర్లను రాత్రి 10.30 గంటల తరువాత ఆపేయాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు చిన్నపిల్లలను చెరువు దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వినాయక నిమజ్జనోత్సవాలు ముగిసేంతవరకు నిర్వహణ కమిటీకి ఎటువంటి సమస్యలున్న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కంట్రోల్ రూమ్లో ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. క్విక్ రెస్పాన్స్ టీమ్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జనోత్సవాల్లో గొడవలు సృష్టించే వ్యక్తులను, గతంలో గొడవలకు పాల్పడిన వారిని గుర్తించి ముందస్తు బైండోవర్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ మహమ్మద్ రఫీ. టూటౌన్ సీఐ రాజారెడ్డి, సత్యనారాయణ, తాలూకా శ్రీ కళా వెంకటరమణ, ట్రాఫిక్ సిఐ గురునాథ్, ఎస్ఐలు రహీముల్లా, అన్సర్ బాషా, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, వినాయక విగ్రహాల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామికి విశేష పూజలు



బద్వేల్ అర్బన్ ఆగస్టు 26 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్ సుమిత్రానగర్ లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో బాద్రపద మాసం పురస్కరించుకొని మంగళవారం తెల్లవారు జాము నుండి ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన తోపాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక ఉభయ దాతలుగా నరసింహారెడ్డి సతీమణి హరిత పబ్బతి సత్యనారాయణ సతీమణి శ్రీదేవి, సూరే సుబ్బరాయుడు సతీమణి అనిత కుటుంబ సభ్యులకు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండగకు సర్వంసిద్ధం

కొనుగోలు దారులతో కిటకిటలాడిన పట్టణం

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త:



అరటిమానులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

వినాయకచవితి పండగ సందడి ఆదివారం మదనపల్లె పట్టణంలోని ప్రముఖ ప్రాంతాల్లో కనిపించింది. చిత్తూరుబస్టాండు, నెహ్రూబజార్, ఆర్ఆర్‌వీధి, బెంగుళూరు బస్టాండు, ఎన్‌టిఆర్ సర్కిల్, నీరుగట్టువారిపల్లె, టౌన్‌బ్యాంకు సర్కిల్, ఆర్టీసి బస్టాండు సర్కిల్, గొల్లపల్లె క్రాస్, నిమ్మనపల్లె క్రాస్, ఈశ్వరమ్మ కాలనీ, నక్కలదిన్నె ప్రాంతాల్లో పండగకు అవసరమైన పండ్లు, అరటిఆకులు, మామిడి ఆకులు, వినాయక విగ్రహాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయడంలో నిమగ్నమయ్యారు. కొనుగోలుదారులు, వాహనదారులతో ప్రముఖ ప్రాంతాల్లో ట్రాఫిక్ నెలకొంది. బుధవారం జరుపుకునే వినాయక చవితి పండగకు మదనపల్లెలో ఎక్కడ చూసినా మంగళవారం రద్దీరద్దీగా ఉండడంతో పోలీసులకు సైతం అదుపు చేసేందుకు కష్టమైంది.

## సీఎం హామీ ప్రకటించిన చోటు నుంచే...

జిల్లా కేంద్రం సాధన కోసం ఆందోళన...!

కూటమి నేతలతో పాటు కాంగ్రెస్ సిపిఎం కూడా...

రాజంపేట, ఆగస్టు26 ప్రభాతవా ర్త

రాజంపేట ను జిల్లా చేయాలని ప్రజల మనోభావం గట్టిగా ఇక్కడ వినిపిస్తోంది. అలాగే మదనపల్లి లో కూడా జిల్లా కేంద్రం చేయాలని అక్కడివారు డిమాండ్ చేస్తున్నారు. మధ్యలో రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంది. అందరికీ న్యాయం చేయాలన్నదే తమ ఉద్దేశం. ప్రజల మనోభావాలు నెరవేర్చకపోతే తిరుగుబాటు తప్పదు. రాజంపేటలో తిరుగుబాటు కనిపిస్తోంది... అంటూ ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా రాజంపేట పాత బస్టాండ్ కూడలిలో జరిగిన బహిరంగ సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు బహిరంగ సభలో మాట్లాడిన చోటు నుంచి మంగళవారం జిల్లా సాధన సమితి నేతలు ఆందోళనకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం పార్టీల నేతలు కూడా జిల్లా సాధన సమితిలో సభ్యులుగా, జేఏసీ నేతలుగా మారి ఆందోళనకు శ్రీకారం చుట్టారు. అందరి లక్ష్యం, డిమాండ్ ఒకటేనని ,రాజంపేట ను జిల్లా చేయాలనేది ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులతోతో ప్రదర్శనకు దిగారు. మరోవైపు రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి హనుమంత నాయుడు ఆధ్వర్యంలో న్యాయవాదులు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మరోవైపు జిల్లా కేంద్రానికి తన వంతు మద్దతు ఎప్పుడు ఉంటుందని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మద్దతు ప్రకటించారు. దీంతో జిల్లా కేంద్రం సాధన కోసం అన్ని పార్టీలు ఏకమైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది.



జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆందోళన చేస్తున్న వివిధ పార్టీల నేతలు

















